© Off : 7768911
Res : 3032451

सहकार संरक्षण समिति

సహకార సంరక్షణ సమితి

**Co-operative Movement Protection Council**

STATE CONVENING COMMITTEE, ANDHRA PRADESH

1-10-134/11(3), Mayur Marg, Begumpet, Hyderabad - 500 016, A.P.

తేది: 25.03.2001

శ్రీయుత నారాచంద్రబాబు నాయుడు గార్కి
గౌరవ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్.

“ ఉగాది శుభాకాంక్షలతో ”

ఆర్యా !

విషయము:- సహకార సంరక్షణ సమితి - రైతులను ఆదుకోవడములో “ ఒన్‌టైమ్ సెటిల్‌మెంట్ ” మరియు పీనల్ ఇంట్రస్టు రద్దుపై - మా నివేదన.

\- \- \-

తమరి నాయకత్వాన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో రైతాంగము ఎదుర్కొంటున్న సమస్యలను నిర్మాణాత్మకమైన చర్యల ద్వారా పరిష్కరిస్తున్నారు. దీనిలో భాగమే ప్రభుత్వము ప్రకటించిన వ్యవసాయ విధానము. కాగా పరిపాలనా యంత్రాంగములో దీని ప్రాముఖ్యతపై పూర్తి అవగాహన కలిగినట్లు లేదనిపిస్తుంది. ప్రకటిత వ్యవసాయ విధానపు నిర్దేశిత లక్ష్యాల సాధనకు వ్యవసాయ మంత్రిత్వశాఖ మరియు సహకార మంత్రిత్వశాఖల మధ్య సమన్వయము ఏర్పరచుకోవడం అత్యంత ఆవశ్యకము.

రైతులను ఆదుకోవడంలో భాగంగానే తమరు రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పొందిన రుణాలపై పీనల్, అపరాధపు వడ్డీ రద్దు చేస్తూ ఒన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకం ఆలోచిస్తున్నట్లు సహకార శాఖామాత్యులు శ్రీ చిక్కాల రామచంద్రరావు గారు శాసన సభలో ప్రకటన ద్వారా తెలియజేసినారు. ఈ నేపథ్యంలో సహకార సంస్థల / సహకార ఉద్యమ ప్రయోజనాలకు అనుకూలముగా ఈ క్రింది అంశాలను సహకార సంరక్షణ సమితి తమరికి నివేదిస్తుంది.

1) రైతుల సభ్యత్వంతో ఏర్పడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సంఘాల సభ్యత్వంతో ఏర్పడిన జిల్లా సహకార కేంద్రబ్యాంకులు నేడు కేంద్రప్రభుత్వం బ్యాంకింగ్ రంగంలో అమలు చేస్తున్న ఎకౌంటింగ్ విధానం (ప్రుడెన్షియల్ నామ్స్) అనుసరిస్తున్నాయి. ఈ విధానం అమలు పరచడానికి కేంద్రప్రభుత్వం వాణిజ్య బ్యాంకులకు రు.25,000/- కోట్లు ఆర్థిక చేయూత చేయగా, సహకార

(పేజీ.. 2..)

Scanned by CamScanner

బ్యాంకులకు ఏమీ సహాయం ఇవ్వలేదు. కాని ఈ ఎకౌంటింగ్ విధానం అమలు వలన దేశంలోని 367 జిల్లా సహకార కేంద్రబాంకులలో ఇప్పటివరకు 151 బాంకులు నాబార్డునుండి రీఫైనాన్సు పొందే అవకాశం కోల్పోతున్నాయి. వీటిలో 11 బాంకులు మన రాష్ట్రంనుంచి వున్నాయి.

కాబట్టి ప్రభుత్వం తీసుకొనే చర్యలు రైతులు పరోక్ష సభ్యత్వం, ఆధిపత్యంలో నున్న జిల్లా సహకార బాంకులు ఆర్థికంగా పటిష్టంగా అయ్యే దిశలో మాత్రమే వుండాల్సి వుంది.

కాబట్టి రైతుకు పీనల్ ఇంట్రస్టు, అపరాధపు వడ్డీ రద్దు మొత్తాన్ని ఆయా ప్రాథమిక సంఘంకు జిల్లా సహకార బ్యాంకుకు ప్రభుత్వం భర్తీచేయాలి. ఈ వడ్డీ రద్దు భారం ప్రాథమిక సంఘం, జిల్లా సహకార కేంద్రబాంకు లేదా రాష్ట్ర సహకార బాంకులపై ఏమాత్రం పడకూడదు.

ఎందుకంటే ఒక వేళ జిల్లా లేక రాష్ట్ర సహకార బాంకులు ఈ భారాన్ని భరించాలని బావిస్తే అవి అనివార్యంగా ఒకటి రెండు సంవత్సరాలలో మూతపడుటకు దోహదం చేస్తుంది. ఈ బాంకుల స్థానంలో బహుళ జాతి సంస్థల ప్రాబల్యంలో గల ప్రైవేటు లోకల్ ఏరియా బాంకులు కాని, నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్సు కంపెనీలు ప్రవేశించి రైతాంగాన్ని మరింత పరాధీనున్ని చేస్తాయి.

2) ఈ వడ్డీ మాఫీ దీర్ఘకాలిక, స్వల్పకాలిక అప్పులకు అందరికి, వర్తించే విధంగా వుండాలి. డిఫాల్టర్‌ను ఆదరించి, ప్రోత్సహించే విధంగా వుండకూడదు.

యీ సందర్భంగా రైతులకు పరపతిని తక్కువ ఖర్చుతో మరియు అందరికి అందే విధంగా ఈ క్రింది చర్యలు తీసుకోవాలని సహకార సంరక్షణ సమితి తమరికి విజ్ఞప్తి చేస్తున్నది.

అ) 'నాబార్డ్' సహకార బాంకులకు పెంచిన రీఫైనాన్సు వడ్డీ రేటును పూర్వస్థాయికి తగ్గించాలి. లేదా ఐదు శాతం వుండునట్లు చెయ్యాలి.

ఆ) అర్హతగల ప్రతి రైతుకు ఋణం అందించే విధంగా "నాబార్డు" వారు సహకార బాంకుల "మినిమమ్ ఇన్‌వాల్వ్‌మెంట్" విధానంలో సడలింపులు తీసుకువచ్చి జిల్లా సహకార కేంద్రబాంకులకు రీ ఫైనాన్సు అందింప చేయాలి.

"ధన్యవాదములతో"

సహకార ఉద్యమ సేవలో

S. Bhoomaiah

(సంభారపు భూమయ్య)
కన్వీనర్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ.
"సహకార సంరక్షణ సమితి"

<u>దీనిప్రతులు:</u>

1) శ్రీ చిక్కాల రామచంద్రరావు గారికి,
సహకార శాఖామాత్యులు

2) శ్రీ డి. శ్రీనివాసులు, ఐ.ఏ.యస్. గారికి
సహకార సంఘాల రిజిస్ట్రారు,
ఆంధ్రప్రదేశ్.

Scanned by CamScanner